వాస్తవం

ఆదివారం 29.11.2026

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి

డెయిలీ కాపీ

జగ్గారెడ్డి ఇంటికి హరీశ్‌రావు



కంది: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమారుడి వివాహం ఈ నెల 25న జరిగింది. శనివారం జగ్గారెడ్డి నివాసంలో జరిగిన సత్యనారాయణస్వామి వ్రతానికి మాజీమంత్రి హరీశ్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరా బాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ను జగ్గారెడ్డి ఆహ్వా నించారు. ఈ మేరకు హరీశ్‌రావు పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన వధూ వరుల ను ఆశీర్వదించారు. 21 ఏండ్ల తర్వాత హరీశ్‌రావును కలుసుకోవడం ఆనం దంగా ఉన్నదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

అక్రిడేషన్‌కు అర్హత పరీక్ష?

రాజకీయ పార్టీలు మీడియాని తమ గుప్పిట్లో ఉంచుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నా యి.తమకు నచ్చింది రాయి అయినా దాన్ని రత్నం గా ప్రజలంతా భావించాలని ఆయా మీడియా సంస్థలు భావిస్తున్నాయి.రాజకీయ నాయకుల మోచేతి నీళ్లు తాగుతూ తమకు నచ్చిన నేతకు నిత్యం భజన చేస్తూ గిట్టని వారిపైన క్షణక్షణం విషం కక్కుతున్నాయి.తాము రాసిందే రాజ్యాంగం .. చూపిందే ప్రపంచం అనే తరహాలో మీడియా చెలరేగిపోతోంది.ఈ పరిస్థితుల్లో నిష్పక్షపాతం అనే పదానికే అర్థం లేకుండా పోయింది. మరి ఇలాంటి మీడియాలు పెద్ద మీడియాలుగా చెలామణిలో ఉన్నాయి కాబట్టి అందులో పనిచేస్తున్నవారందరికీ అక్రిడేషన్లు ఇద్దామా?





- జర్నలిస్టుగా ఎవరు అర్హులు?
- అక్రెడిటేషన్ ఉన్న జర్నలిస్టులకే రక్షణ కల్పించాలా?
- సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకూ అవే హక్కులు వర్తిస్తాయా?
- పరిశీలిస్తామన్న సుప్రీంకోర్టు



సమాచార శాఖలో కుంభకోణాలు ?

ఉపాధ్యాయులుగా పనిచేయాలంటే టెట్ పరీక్ష ఉన్నట్లుగానే జర్నలిస్టులు అక్రిడేషన్ గుర్తింపు అందుకో వాలంటే ఖచ్చితంగా ప్రభుత్వాలు ప్రతీ యేడు అక్రిడేషన్ టెస్ట్ నిర్వహించాలి.ఈ టెస్ట్‌కు హాజరు కావాలంటే విద్యార్హతతోపాటు ఇతర నిబంధనల ను ఖచ్చితంగా రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఒక్కసారి అక్రిడేషన్ అర్హత పరీక్షలో పాస్ అయిన ఆయా విలేకర్లకు మీడియా సంస్థల పేరుతో కాకుండా ఆ విలేకరి వ్యక్తిగతంగా అక్రిడేషన్ జారీ చేయాలి.ఈ కార్డు ఉన్నవారినే ఆయా పత్రికలు విలేకర్లుగా నియమించుకునే అవకాశం ఉంటుంది.దీంతో విజ్ఞాన వంతులు, సమాజం మీద అవగాహన ఉన్న అక్షర జ్ఞానులు విలేకర్లుగా సమాజంలో పనిచేయగలుగుతారు. అప్పుడు ఈ నకిలీల గోలను అరికట్టవచ్చు. అక్రిడేషన్ల పరీక్షతోపాటు, పరీక్షకు కావాల్సిన విద్యార్హత, ఉండాల్సిన సిలబస్ వంటి అనేక అంశాల కూర్పు కోసం వెంటనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట బద్ధత కల మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది.



కోట్ల రూపాయలను కుమ్మరించి బలవంతపు సర్కులేషన్లతో అగ్రశ్రేణి మీడియాలుగా ఓ కృత్రిమ పాఠకాదరణను పొందిన మీడియాలకు మెజార్టీ అక్రిడేషన్ల వాటా ఉంది.మరి ప్రజల కోసం పనిచేయకుండా రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకున్న మీడియాల్లో కేవలం హంగులు, ఆర్భాటాలు ఉన్నాయి కాబట్టి వారికే మెజార్టీ అక్రిడేషన్ల వాటా ఇస్తే వారంతా జర్నలిస్టులు ఎలా అవుతారు? రాజకీయ పార్టీ పత్రికల్లో పనిచేసేవారు పార్టీ కార్యకర్తలు మాత్రమే కానీ జర్నలిస్టులు ఎలా అవుతారు? ఈ విషయం కూడా సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.అదేవిధంగా సమాచార శాఖ లోపభూయి ష్టమైన నిబంధనలతో ఇప్పుడు జారీ చేసిన అక్రి డేషన్లు,మీడియాలకు ఇచ్చే ప్రభుత్వ ప్రకటలన్నీ బోగస్సే.ఎందుకంటే ఇప్పుడు అగ్రశ్రేణి మీడియాలుగా చెప్పుకుంటూ సమచార శాఖలకు ఇచ్చిన సర్కులేషన్ సర్టిఫికెట్లు దాదాపు తప్పుల తడకనే.వాస్తవానికి ప్రభుత్వానికి చూపించే ప్రింట్ కాపీల సంఖ్య నిజంగా ప్రింట్ అయ్యే కాపీల సంఖ్య ఏ మాత్రం సరిపోలవు.ప్రభుత్వానికి తమ సర్కులేషన్ 5 లక్షలు అని చూపించే మీడియాల నిజమైన సర్కులేషన్ లక్ష లోపే ఉంటుందన్నద యథార్థం.అంటే మూడొంతుల తప్పుడు సర్కులే షన్ సంఖ్యలను చూపించి మెజార్టీ అక్రిడేన్ల వాటాను దక్కించుకుంటూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రకటనలను దోచేస్తుండటం అతిపెద్ద కుంభఖోణం కాక మరేంటి?

తెలంగాణకు 26 లోక్‌సభ సీట్లు!

పునర్విభజన తర్వాత రాష్ట్రాలకు పెరిగే లోక్‌సభ స్థానాల పటాన్ని విడుదల చేసిన కేంద్రం

న్యూఢిల్లీ: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఎన్ని స్థానాలు పెరగనున్నాయో చూపించే పటాన్ని కేంద్రం శనివారం విడుదల చేసింది. పార్లమెంట్ వ్యవహారాల సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ పటాన్ని పంచుకున్నారు. దీని ప్రకారం తెలంగాణకు 26, ఆంధ్రప్రదేశ్‌కు 38 లోక్‌సభ సీట్లు పెరగనున్నాయి. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ పటం వెలువడింది. లోక్‌సభను సోమవారం, రాజ్యసభను బుధవారం సమావేశప రచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతానికి లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచాలని బిల్లులు ప్రతిపాదిస్తున్నాయి. రాష్ట్రాలన్నింటికీ ఒకే విధంగా స్థానాలు పెరుగు తాయని, 2051 వరకు అవి కొనసాగుతాయని పేర్కొన్నాయి. రాజ్యాంగం (132వ సవరణ) బిల్లు, పునర్విభజన (రెండో) బిల్లు అనే రెండు కొత్త బిల్లులను నాలుగు రోజుల ప్రత్యేక సమావేశాల్లో లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాలు డిసెంబర్ 3న ముగియనున్నాయి. పునర్విభజన తర్వాత లోక్‌సభ సభ్యుల సంఖ్య ప్రస్తుత 543 నుంచి 816కు పెరుగుతుందని బిల్లులు సూచిసు ్నాయి. కేంద్ర క్యాబినెట్ శుక్రవారం ఆమోదించిన కొన్ని గంటలకే బిల్లుల ప్రతులను హిందుస్తాన్ టైమ్స్ పరిశీలించింది. ప్రస్తుతం బేసి సంఖ్యలో లోక్‌సభ స్థానాలు ఉన్న పంజాబ్, తెలంగాణ,



తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అద నంగా వచ్చే అర సీట్లను ఎలా పూర్తి సంఖ్యకు మార్చుతారనే విషయం బిల్లుల్లో లేదు. తమిళ నాడుకు 58.5 స్థానాలను 59కి, ఆంధ్రప్రదేశ్‌కు 37.5ను 38కి, పంజాబ్‌కు 19.5 సీట్లను 20కి, తెలంగాణకు 25.5ను 26కి పూర్తి చేసినట్టు పటంలో కనిపిస్తున్నది. బేసి సంఖ్యలో స్థానాలున్న రాష్ట్రాల్లో ఈ పూర్తి సంఖ్యల లెక్క కారణంగా పెం పు దాదాపు ఒకే స్థాయిలో ఉండనుంది. ప్రస్తుతం ఒక్క లోక్‌సభ స్థానం ఉన్న కేంద్రపాలిత ప్రాం తాల్లో ఆ సంఖ్య రెండుకు పెరిగితే అది 100 శా తం పెంపు అవుతుంది. ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతానికి 50 శాతం పెంపు ఉంటుందని బిల్లు చెబుతున్నది. ఈ లెక్కన కొత్త లోక్‌సభలో 816 మంది సభ్యులు ఉంటారు. ప్రభుత్వం కూడా ఇదే సంఖ్యను పేర్కొన్నది. పునర్విభజన బిల్లుల భవిత వ్యంపై ఇంకా నిర్ణయం రావాల్సి ఉన్నది. ఈ నెల 30 నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక సమావేశాల్లో వాటిని పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు.

నేడు చలో కరీంనగర్

- దీక్షా దివస్ సభకు సర్వం సిద్ధం
- అల్గునూరులో మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభం
- ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్ : తెలంగాణ ఉద్యమ చరిత్రలో నవంబర్ 29కి ప్రత్యేక స్థానం ఉన్నది. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు నాంది పలికిన రోజు అది. నాడు కరీంనగర్ జిల్లా అల్గునూరు చౌర స్తా వద్ద కేసీఆర్ అరెస్టయిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా అదే ప్రాంతంలో దీక్షా దివస్ స్ఫూర్తి బహి రంగ సభకు బీఆర్ఎస్ సిద్ధమైంది.ఈ నేపథ్యంలో అల్గునూరు వేదికగా ఆదివారం మధ్యాహ్నం 3 గం టలకు నిర్వహించనున్న సభకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఉమ్మడి కరీం నగర్ జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, ఉద్యమ కారులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివ చ్చేందుకు సిద్ధమమయ్యారు.



నేడు ఎస్ఐ ప్రిలిమ్స్ రాత పరీక్ష

- నిమిషం ఆలస్యం అయినా అనుమతి లేదు
- నెగిటివ్ మార్కుల విధానం అమలు

హైదరాబాద్, నవంబరు 28 : తెలంగాణలో సబ్ ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ) పోస్టులకు సంబంధించిన ప్రిలిమ్స్ రాత పరీక్ష ఆదివారం 335 కేం ద్రాల్లో నిర్వహిస్తున్నారు. ఉదయం పది గంటలకు పరీక్ష ప్రారంభ మవుతుందని, ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రాల్లోకి అనుమతిం చమని, అభ్యర్థులు కనీసం గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకో వాలని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు అధి కారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 275 ఎస్ఐ పోస్టులకు సంబం ధించి 1,60,712 మం ది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవను న్నారు.అభ్యర్థులు తమ ఫొ టో అంటించిన హాల్ టికెట్లను, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే తమతో తెచ్చుకోవాలని, ఒరిజనల్ ఫొటో గుర్తింపు కార్డు ఏదైనా ఉండాలని, మొబైల్ ఫోన్, వాచీ, కాలిక్యులేటర్, ఎల క్ట్రానిక్ గాడ్జెట్‌లు, నగలు, పర్సు, వాటర్ బాటిళ్లను అనుమతిం చమని అధికారులు తెలిపారు. నెగిటివ్ మార్కుల విధానం కాబట్టి సరైన సమాధానానికి ఒక మార్కు ఇస్తే, తప్పు సమాధానానికి 0.20 మార్కులు కట్ చేస్తారని... సమాధానం తెలియకపోతే వదిలివేస్తే మార్కులు కట్ కావని అధికారులు వివరించారు.

పునర్విభజన ఖాయమే

- లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా బిల్లు ఆమోదానికి రంగం సిద్ధం
- మద్దతు ప్రకటించిన డీఎంకే, ఎన్‌సీపీ(ఎస్పీ)..
- అనుకూలంగా 355 మంది సభ్యులు!
- 358 మంది ఓటు వేస్తే నెగ్గనున్న బిల్లు
- డిసెంబరు 2న లోక్‌సభలో,
- 3న రాజ్యసభలో బిల్లుకు ఓటింగ్



నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ అమలు బిల్లు ఈసారి ఆమోదం పొందడం ఖాయంగా కనిపిస్తోంది. ఇందుకోసం లోక్‌సభలో అవసరమైన మూడింట రెండో వంతు సభ్యుల మద్దతును అధికార పక్షం దాదాపుగా కూడగట్టింది. ఎన్‌డీపీ భాగస్వామ్య పార్టీలకు తోడు డీఎంకే, ఎన్‌సీపీ (శరద్‌పవార్) కూడా డీలిమిటేషన్ బిల్లుకు తాము మద్దతిస్తామని ప్రకటించాయి. దీంతో డీలిమిటేషన్ బిల్లు ఆమోదం ఇక లాంఛనమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అక్రిడేషన్‌కు అర్హత పరీక్ష?

●జర్నలిస్టుగా ఎవరు అర్హులు?
●అక్రెడిటేషన్ ఉన్న జర్నలిస్టులకే రక్షణ కల్పించాలా?
●సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకూ అవే హక్కులు వర్తిస్తాయా?
●పరిశీలిస్తామన్న సుప్రీంకోర్టు





ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సమాజానికి తెలియజేసేదే పాత్రికేయం. శాసన,కార్యనిర్వాహక,న్యాయ శాఖల తర్వాత ప్రజాస్వామ్యానికి నాలుగోస్తంభంగా జర్నలిజం అశేషమైన సేవలనందిస్తోంది. అన్నిరంగాల్లో మార్పులు చోటుచేసుకున్నట్లే జర్నలిజంలో కూడా గణనీయమార్పులు,నూతన ఒరవడి వచ్చింది. ఒకప్పుడు అచ్చు అయ్యే పత్రికల్లో పనిచేసేవారిని పాత్రికేయులుగా గుర్తించారు.రానురాను దృశ్యమాధ్యం వచ్చింది.దీంతో అటు ప్రింట్ ఇటు ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేసేవారంతా జర్నలిస్టులుగా గుర్తింపు పొందారు.ప్రభుత్వాలు ఈ రెండు రంగాల్లో పనిచేసే విలేకర్లకు వివిధ నిబంధనల మేర అక్రిడేషన్లు జారీ చేస్తోంది.అయితే ఇంతవరకు బాగానే ఉంది.గత ఐదారేండ్లు..ముఖ్యంగా కరోనా సమయం నుంచి సెల్‌ఫోన్ల వినియోగం బాగా పెరిగింది.ఒకరి దగ్గర ఒకటికి మించి సెల్‌ఫోన్లు ఉంటున్నాయి.అరచేతిలో ప్రపంచం ఇమిడిపోయింది.ప్రపంచంలో ఏం జరుగుతుందో క్షణాల్లో తెల్సిపోతోంది.ఈ మార్పు పాత్రికేయ రంగంలో కూడా అనివార్యమైంది.దీంతో ఇప్పుడు సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది.ఎంతో శ్రమతో కూడిన అచ్చు వేసే పత్రికలు,కోట్లాది రూపాయలు వెచ్చించి నడిపే శాటిలైట్ న్యూస్ ఛానెళ్ల నిర్వహణ కన్నా తేలికగా.. లక్షలాదిమందికి చిన్న మొబైల్ ఫోన్ ఉంటే సమాచారాన్ని చేరవేయవచ్చనే పరిస్థితి ఉంది.దీంతో నూతన ఒరవడితో సామాజిక మాధ్యమాల ద్వారా జనాల్లోకి విరివిగా తేలికగా తమ అభిప్రాయాలను చెప్పడానికి యూట్యూబ్ ఛానెళ్లు, డిజిటల్ వేదికలు పుట్టుకొచ్చాయి. ఈ వేదికలకు జనాల్లో బాగా ఆదరణ ఉన్నది.ఒకరకంగా చెప్పాలంటే అగ్రశ్రేణి మీడియాలను మించి వీటికి జనాదరణ ఉన్నది.ఇప్పుడు ఈ వేదికల మీద నుంచి ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నవారు, ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తున్నవారు కూడా మేం కూడా పాత్రికేయులమే..మాకు కూడా ప్రభుత్వ గుర్తింపు దక్కాలి..ప్రభుత్వ ఫలాలు అందాలని గొంతెత్తుతున్నాయి.ఇందులో మంచీ చెడుల సంగతి తర్వాత చర్చించవచ్చు.డిజిటల్ వేదికల ద్వారా పనిచేస్తున్న వారు జర్నలిస్టులా? కాదా? అసలు ఎవరు జర్నలిస్టులు? ఎవరికి అక్రిడేషన్? ఎవరికి రక్షణ? అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రశ్నార్థకంగానే ఉంది. దీనికి సరియైన సమాధానం వెతికే పనిని అటు పాలకులు,ఇటు జర్నలిస్టు సంఘాలు ప్రయత్నించకపోయినా అనుకోకుండా ఈ విషయం మీద దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రెండు రోజుల కిందట స్పందించడం ఇప్పుడు జర్నలిస్టు వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

జర్నలిస్టుగా ఎవరు అర్హత పొందుతారు, నిరసనలను కవర్ చేసే సమయంలో స్వయం ప్రకటిత రిపోర్టర్ల కంటే గుర్తింపు పొందిన (అక్రెడిటెడ్) మీడియా వ్యక్తులకు ఎక్కువ రక్షణకు అర్హత ఉందా అనే అంశాలను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు గురువారం తెలపడం గమనార్హం. పాత్రికేయ స్వేచ్ఛను, శాంతి భద్రతలు, చట్ట నిర్వహణతో సమతుల్యం చేయాలని ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. అక్టోబర్ 10, 11 తేదీలలో ఢిల్లీలో జరిగిన నిరసనలను కవర్ చేస్తున్న ఏడుగురు జర్నలిస్టులను నిర్బంధించడం, వారిపై దాడి చేయడం, ఆటంకాలు కలిగించడం వంటి ఆరోపణలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆర్ సుభాష్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీకి సుప్రీంకోర్టు సిఫార్సు చేసింది. జర్నలిస్టులు నిరసన ప్రదేశాల్లో ఉన్నారా, వారు అధిక బలప్రయోగానికి గురయ్యారా అనే అంశాలను నిర్ధారించేందుకు సంబంధిత సాక్ష్యాధారాలను ఐదుగురు సభ్యుల కమిటీ ముందు సమర్పించాలని పిటిషనర్లకు ధర్మాసనం సూచించింది. గుర్తింపు పొందిన జర్నలిస్టులకు లభించే రక్షణ స్వయం ప్రకటిత జర్నలిస్టులకు లభించకపోవచ్చని జస్టిస్ బాగ్చీ అన్నారు.

జర్నలిస్టులను రిపోర్టింగ్ ప్రదేశాల నుంచి బలవంతంగా తొలగించారని, సంఘటనలను రికార్డ్ చేయకుండా శారీరక బలప్రయోగానికి గురిచేశారని కేరళ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ తమ పిటిషన్లలో ఆరోపించాయి. నిరసనలను కవర్ చేస్తున్న గుర్తింపు పొందిన జర్నలిస్టులు తమ ప్రెస్ గుర్తింపు పత్రాలను చూపించినప్పటికీ వారిని అడ్డగించి, ఈడ్చుకెళ్లి, దుర్భాషలాడి నిర్బంధించారని పిటిషన్లలో పేర్కొన్నారు. పిటిషనర్ల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది పీవీ దినేష్ వాదిస్తూ అదుపులోకి తీసుకున్న ఏడుగురు జర్నలిస్టులు రీల్స్ చేసే వ్యక్తులు కాదని, వారు పెద్ద మీడియా సంస్థలకు చెందిన వారని తెలిపారు. గుర్తింపు పొందిన జర్నలిస్టులు ఏదైనా ఘటనను కవర్ చేస్తున్నప్పుడు వారిని అదుపులోకి తీసుకోవచ్చా అన్నది ఇక్కడ ప్రశ్న అని ఆయన వాదించారు. సందర్భం వచ్చింది కావున ఎవరు జర్నలిస్టులు? ఎవరికి రక్షణ? అనే విషయాన్ని పరిశీలిస్తామని దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.నిరసన ప్రదర్శనలను కవర్ చేస్తున్న సందర్భంగా తమని తమ పనిచేసుకోనివ్వకుండా పోలీసులు దమన నీతిని ప్రదర్శించారని ఏడుగురు పాత్రికేయుల తరపున దాఖలైన పిటిషన్లపైన అత్యున్నత న్యాయస్థానం ఎవరికి రక్షణ అనే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పడం గమనార్హం. అయితే ఎవరు జర్నలిస్టులు? ఎవరికి అక్రిడేషన్లు? ఎవరికి రక్షణ? ఎవరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు? అనే విషయాల మీద కూలంకంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.పిటిషనర్ల తరపున హాజరైన సీనియర్ న్యాయవాది పీవీ దినేష్ వాదిస్తూ అదుపులోకి తీసుకున్న ఏడుగురు జర్నలిస్టులు రీల్స్ చేసే వ్యక్తులు కాదని, వారు పెద్ద మీడియా సంస్థలకు చెందిన వారని తెలిపారు. గుర్తింపు పొందిన జర్నలిస్టులు ఏదైనా ఘటనను కవర్ చేస్తున్నప్పుడు వారిని అదుపులోకి తీసుకోవచ్చా అన్నది ఇక్కడ ప్రశ్న అని ఆయన వాదించారు. అయితే చిన్న పెద్ద అనేది ఇక్కడ సమస్య కాదు. చిన్న మీడియా అయినా పెద్ద మీడియా అయినా ప్రజల కోసం పనిచేసే మీడియాల్లో ఉన్నవారంతా జర్నలిస్టులే.పెద్ద మీడియాల్లో పనిచేస్తున్నంత మాత్రానా వారికి రక్షణ ఉండాలన్నది సరియైనది కాదు.ప్రజల కోసం పనిచేసే ప్రతీ పాత్రికేయుడికి నిబంధనల మేర రక్షణ ఉండాల్సిందే.అయితే ప్రభుత్వాల దృష్టిలో ఎవరు జర్నలిస్టు? అనేదే అసలు ప్రశ్న కదా? ఈ ప్రశ్నకు సరియైన నిర్వచనం లేనప్పుడు ఇక ముందు కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతూనే ఉంటాయి.ఇక అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టుకు ఉన్న రక్షణ గుర్తింపు లేని జర్నలిస్టుకు ఉండదని జస్టిస్ బాగ్చీ అభిప్రాయపడినట్లుగా వార్తలు వచ్చాయి.ఒకవేళ జస్టిస్ బాగ్చీ అభిప్రాయపడింది నిజమే అయితే ఇంతకన్నా దురదృష్టం మరొకటి ఉండదు.జర్నలిస్టు అంటే ఎవరు? ఎవరికి అక్రిడేషన్లు? అనేదే ప్రశ్నార్థకంగా ఉన్నప్పుడు అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టుకు ఎక్కువ రక్షణ ఉంటుందని జస్టిస్ బాగ్చీ అభిప్రాయపడటం మెజార్టీ పాత్రికేయులకు అన్యాయం చేసే చర్యగానే ఉంటుంది.ఎందుకంటే మీడియా అక్రిడేషన్ల జారీపై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నాయి.అనర్హుల చేతిలో అక్రిడేషన్లు చేరిపోయాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.ఇందుకు అనేక బలమైన ఆధారాలు కూడా ఉన్నాయి.ఉదాహరణకు తెలంగాణలో అక్రిడేషన్లు అంగట్లో సరుకుగా మారిపోయాయి. రూ.30 నుంచి 50 వేల వరకు చెల్లించి నాన్ జర్నలిస్టులు అక్రిడేషన్లను కొనుక్కొని సీనియర్ జర్నలిస్టుల కోటాలో చేరిపోయారు.దీనికి కారణం అక్రిడేషన్ ఉంటేనే ఇండ్ల జాగలు,అక్రిడేషన్ ఉంటేనే ప్రభుత్వ రాయితీలు అంటూ అటు పాలకులు,ఇటు జర్నలిస్టు సంఘాలు చేసిన తప్పుడు ప్రచారంతో అక్రిడేషన్లకు భలే గిరాకీ ఏర్పడింది. దీంతో సగం అక్రిడేషన్లు అంగట్లో అమ్ముడుపోయాయి.ఇనుము దొంగతనాలు చేసేవారి నుంచి ప్రభుత్వ కొలువులు చేసేవారికి కూడా అక్రిడేషన్లు ఉన్నాయి.అక్షరం ముక్క రాయలేని వారు కూడా నేడు అక్రిడేటెడ్ జర్నలిస్టులుగా మారిపోయారు. పైగా ఇప్పుడు రాజకీయ పార్టీలు మీడియాలను అధికారికంగా నిర్వహిస్తున్నాయి.ప్రతీ రాజకీయ పార్టీకి ఓ మీడియా ఉన్నది.వందల కోట్ల రూపాయలను కుమ్మరించి బలవంతపు సర్కులేషన్లతో అగ్రశ్రేణి మీడియాలుగా ఓ కృత్రిమ పాఠకాదరణను పొందిన మీడియాలకు మెజార్టీ అక్రిడేషన్ల వాటా ఉంది.మరి ప్రజల కోసం పనిచేయకుండా రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకున్న మీడియాల్లో కేవలం హంగులు, ఆర్భాటాలు ఉన్నాయి కాబట్టి వారికే మెజార్టీ అక్రిడేషన్ల వాటా ఇస్తే వారంతా జర్నలిస్టులు ఎలా అవుతారు? రాజకీయ పార్టీ పత్రికల్లో పనిచేసేవారు పార్టీ కార్య కర్తలు మాత్రమే కానీ జర్నలిస్టులు ఎలా అవుతారు? ఈ విషయం కూడా సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.అదేవిధంగా సమాచార శాఖ లోపభూయిష్టమైన నిబంధనలతో ఇప్పుడు జారీ చేసిన అక్రిడేషన్లు,మీడియాలకు ఇచ్చే ప్రభుత్వ ప్రకటలన్నీ బోగస్సే.ఎందుకంటే ఇప్పుడు అగ్రశ్రేణి



మీడియాలుగా చెప్పుకుంటూ సమచార శాఖలకు ఇచ్చిన సర్కులేషన్ సర్టిఫికెట్లు దాదాపు తప్పుల తడకనే.వాస్తవానికి ప్రభుత్వానికి చూపించే ప్రింట్ కాపీల సంఖ్య నిజంగా ప్రింట్ అయ్యే కాపీల సంఖ్య ఏ మాత్రం సరిపోలవు.ప్రభుత్వానికి తమ సర్కులేషన్ 5 లక్షలు అని చూపించే మీడియాల నిజమైన సర్కులేషన్ లక్ష లోపే ఉంటుందన్నద

ఉపా ధ్యాయులుగా పనిచేయాలంటే టెట్ పరీక్ష ఉన్నట్లు గానే జర్నలిస్టులు అక్రిడేషన్ గుర్తింపు అందుకో వాలంటే ఖచ్చితంగా ప్రభుత్వాలు ప్రతీ యేడు అక్రిడేషన్ టెస్ట్ నిర్వహించాలి.ఈ టెస్ట్‌కు హాజరు కావాలంటే విద్యార్హతతోపాటు ఇతర నిబంధనల ను ఖచ్చితంగా రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఒక్కసారి అక్రిడేషన్ అర్హత పరీక్షలో పాస్ అయిన ఆయా విలేకర్లకు మీడియా సంస్థల పేరుతో కాకుండా ఆ విలేకరి వ్యక్తిగతంగా అక్రిడేషన్ జారీ చేయాలి.ఈ కార్డు ఉన్నవారినే ఆయా పత్రికలు విలేకర్లుగా నియమించుకునే అవకాశం ఉంటుంది.దీంతో విజ్ఞాన వంతులు, సమాజం మీద అవగాహన ఉన్న అక్షర జ్ఞానులు విలేకర్లుగా సమాజంలో పనిచేయగలుగుతారు. అప్పుడు ఈ నకిలీల గోలను అరికట్టవచ్చు. అక్రిడే షన్ల పరీక్షతోపాటు, పరీక్షకు కావాల్సిన విద్యార్హత, ఉండాల్సిన సిలబస్ వంటి అనేక అంశాల కూర్పు కోసం వెంటనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట బద్ధత కల మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయా ల్సిన అవసరం ఉన్నది.

యథార్థం.అంటే మూడొంతుల తప్పుడు సర్కులేషన్ సంఖ్యలను చూపించి మెజార్టీ అక్రిడేన్ల వాటాను దక్కించుకుంటూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రకటనలను దోచేస్తుండటం అతిపెద్ద కుంభకోణం కాక మరేంటి? మీడియాలు ప్రభుత్వానికి చెబుతున్న ప్రింట్ కాపీల లెక్కల ఎంత? నిజంగా ప్రింట్ చేస్తున్న కాపీల లెక్క ఎంత? న్యూస్ ప్రింట్ కోసం ప్రభుత్వానికి కడుతున్న జీఎస్టీ ఎంత? కాలుతున్న కరెంట్ యూనిట్ల సంఖ్య ఎంత? ఇలా ప్రతి విషయం మీద కూడా సుప్రీం కోర్టు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో అర్థం చేసుకోవాల్సిన విషయం ఏంటంటే అసలు సమాచార శాఖ నిబంధనలే లోపభూయిష్టంగా ఉన్నాయి.ఇలాంటి హేతుబద్ధత లేని నిబంధనల మూలంగా అక్రిడేషన్లు పొందిన వారంతా పాత్రికేయులే..మిగతా వారంతా నాన్ జర్నలిస్టులు అనడం అవివేకమే.పైగా అక్రిడేషన్ ఉన్నవారికే రక్షణ అనడం కూడా తప్పుడు అభిప్రాయమే. అసలు అక్రిడేషన్‌ల జారీనే పూర్తిగా తప్పుల తడకగా ఉంటే ఇక అక్రిడేషన్‌లు ఉన్నవారే జర్నలిస్టులు..వారికే రక్షణ..వారికే సంక్షేమం అనడం హాస్యాస్పదమే.దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో పూర్తి పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.వాస్తవానికి ప్రపంచం మారింది.దేశ జనాభా పెరిగింది.సమస్యలు పెరిగాయి..మీడియాల సంఖ్య పెరిగింది.జర్నలిస్టుల సంఖ్య పెరిగింది.ఈ పెరుగుదలకు అనుగుణంగా ప్రభుత్వాలు అక్రిడేషన్లు జారీ చేయడం లేదు.అసలు ఒక రాష్ట్రంలో ఎంత మంది జర్నలిస్టులు ఉండాలి? అనేది ఎవరైనా నిర్ణయించారా? ఎన్ని మీడియాలు మాత్రమే ఉండాలనే నిబంధన ఏదైనా ఉన్నదా? అలాంటి నిబంధనలు ఏవీ లేవన్నది గమనార్హం.నిబంధనల మేరకు ఎవరైనా మీడియా సంస్థను ఏర్పాటు చేసుకోవచ్చు.ఒకవేళ ప్రింట్ కాపీలతో పాఠకుల ముందుకు వెళ్ళాంటే కేంద్ర సంస్థనే ఆయా మీడియాలకు అనుమతులను జారీ చేస్తోంది.ఇలా అనుమతులు ఇచ్చిన మీడియాల్లో పనిచేసేవారంతా పాత్రికేయులే కదా? వారందరికీ అక్రిడేషన్లు జారీ చేయాల్సిందే కదా? సరే..అక్రిడేషన్ ఉంటే బస్సులో ఉచిత ప్రయాణం అందించకున్నా..ఇండ్ల జాగలు ఇవ్వకున్నా ఆయా మీడియాల్లో పనిచేసేవారంతా జర్నలిస్టులే కదా? ప్రభుత్వ అనుమతి పొంది వర్కింగ్ జర్నలిస్టులుగా ఉన్నవారినందరిని గుర్తించి అక్రిడేషన్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.కానీ ఆ బాధ్యతను మరచిన పాలకులు తమ వద్ద బడ్జెట్ లేదని తమకు ఆ స్థోమత లేదనే యథార్థాన్ని చెప్పలేక అక్రిడేషన్‌లు జారీ చేయడం లేదు. వాస్తవానికి ఉచిత బస్సు ప్రయాణానికి అక్రిడేషన్‌కు సంబంధం లేదు.క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతీ పాత్రికేయుడికి అక్రిడేషన్ ఉండాలి.అక్రిడేషన్ అనేది యాజమాన్యాల గుర్తింపు కాకుండా క్షేత్రస్థాయిలో పనిచేసే పాత్రికేయుల గుర్తింపుగా మాత్రమే ఉండాలి.అక్రిడేషన్‌ను సర్వరోగ నివారిణిగా చూడరాదు.అలా చేయడంతోనే నేడు అంగట్లో అక్రిడేషన్‌లు కొనుగోలు సరుకుగా మారిపోయాయి.పత్రికలు నిబంధనల మేర నిర్వహిస్తున్నందుకు ఆయా పత్రికలు లేదా మీడియా యాజమాన్యాలకు ప్రభుత్వ ప్రకటనలు, న్యూస్ ప్రింట్ కొనుగోలులో రాయితీలు,విద్యుత్ సబ్సిడీలు,పన్నుల మినహాయింపు,మెషినరీల కొనుగోలుకు,స్టూడియోల ఏర్పాటునకు వడ్డీలేని రుణాలను మంజూరు చేయాలి.అలాంటప్పుడు అటు క్షేత్రస్థాయిలో పనిచేసే విలేకరికి గుర్తింపుగా అక్రిడేషన్ ఉంటుంది.పత్రికలు నిర్వహిస్తున్నందుకు యాజమాన్యాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. ఉపాధ్యాయులుగా పనిచేయాలంటే టెట్ పరీక్ష ఉన్నట్లు గానే జర్నలిస్టులు అక్రిడేషన్ గుర్తింపు అందుకో వాలంటే ఖచ్చితంగా ప్రభుత్వాలు ప్రతీ యేడు అక్రిడేషన్ టెస్ట్ నిర్వహించాలి. ఈ టెస్ట్‌కు హాజరు కావాలంటే విద్యార్హతతోపాటు ఇతర నిబంధనలను ఖచ్చితంగా రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఒక్కసారి అక్రిడేషన్ అర్హత పరీక్షలో పాస్ అయిన ఆయా విలేకర్లకు మీడియా సంస్థల పేరుతో కాకుండా ఆ విలేకరి వ్యక్తిగతంగా అక్రిడేషన్ జారీ చేయాలి. ఈ కార్డు ఉన్నవారినే ఆయా పత్రికలు విలేకర్లుగా నియమించుకునే అవకాశం ఉంటుంది.దీంతో విజ్ఞాన వంతులు, సమాజం మీద అవగాహన ఉన్న అక్షర జ్ఞానులు విలేకర్లుగా సమాజంలో పనిచేయగలుగుతారు. అప్పుడు ఈ నకిలీల గోలను అరికట్టవచ్చు. అక్రిడేషన్ల పరీక్షతోపాటు, పరీక్షకు కావాల్సిన విద్యార్హత, ఉండాల్సిన సిలబస్ వంటి అనేక అంశాల కూర్పు కోసం వెంటనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట బద్ధత కల మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది.ఈ విషయం మీద కూడా సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించాలి. దేశానికి అతి పెద్ద చీడగా మీడియా మారిపోతోంది. రాజకీయ పార్టీలు మీడియాని తమ గుప్పిట్లో ఉంచుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి.తమకు నచ్చింది రాయి అయినా దాన్ని రత్నంగా ప్రజలంతా భావించాలని ఆయా మీడియా సంస్థలు భావిస్తున్నాయి.రాజకీయ నాయకుల మోచేతి నీళ్లు తాగుతూ తమకు నచ్చిన నేతకు నిత్యం భజన చేస్తూ గిట్టని వారిపైన క్షణక్షణం విషం కక్కుతున్నాయి.తాము రాసిందే రాజ్యాంగం.. చూపిందే ప్రపంచం అనే తరహాలో మీడియా చెలరేగిపోతోంది.ఈ పరిస్థితుల్లో నిష్పక్షపాతం అనే పదానికే అర్థం లేకుండా పోయింది. మరి ఇలాంటి మీడియాలు పెద్ద మీడియాలుగా చెలామణిలో ఉన్నాయి కాబట్టి అందులో పనిచేస్తున్నవారందరికీ అక్రిడేషన్లు ఇద్దామా? అలాంటి మీడియాల్లో పనిచేసేవారికి మాత్రమే రక్షణ కల్పిద్దామా? అనే అంశాల మీద మాత్రమే ఎవరు వ్యాఖ్యానించినా.. ఎవరు అభిప్రాయపడినా సమస్య మూలాల్లోకి వెళ్ళకుండా చేపట్టే తాత్కాలిక ఉపశమన చర్యలుగా మాత్రమే చూడాల్సి ఉంటుంది. ఎందుకంటే క్యాన్సర్ ముదిరితే వ్యాధి మూల కణాలకు చికిత్స చేయాలే తప్ప చర్మంపైన మందులు పూస్తే ప్రయోజనం శూన్యం.అలాగే ఇప్పుడు మీడియా కూడా సమాజానికి క్యాన్సర్ కన్నా ప్రమాదకరంగా మారిపోయింది.దీనికి మూలాల్లో తగిన వైద్యం చేయాలే తప్ప..రక్షణ..రాయితీలంటూ గగ్గోలుపెడితే అదంతా వృథా ప్రయాసనే అవుతుంది.మరి ఈ విషయం మీద దేశ అత్యున్నత న్యాయస్థానం దృష్టిపెడుతుందో లేదో చూడాలి.ఎవరు జెస్తన్నా..ఎవరు కాదన్నా..ప్రస్తుతం నడుస్తున్న డిజిటల్ యుగంలో పత్రిక ప్రింట్ కాపీలు చదివే వారు తక్కువ. క్షణాల్లో సమాచారం అరచేతిలో కన్పిస్తోంది.ఏది నిజం? ఏది అబద్ధం అనే విషయం మీద లెక్కలేనన్ని భిన్నాభిప్రాయాలు సోషల్ మీడియా వేదిక మీద కన్పిస్తున్నాయి.ఇన్నాళ్లూ ఒకవైపే చూపించే కార్పోరేట్ సిండికేట్ మీడియాలకు కాలం చెల్లింది.ఒక వైపే చూస్తాం.. జనాలు కూడా మా కళ్లతోనే చూడాలనే ఎల్లో పాత్రికేయానికి ప్రజలు పాతరేస్తున్నారు.ఇప్పుడు లక్షల సర్కులేషన్లు..అతి పెద్ద మీడియాలుగా గొప్పలు చెప్పుకుంటున్న ఏ మీడియాకు బయట చెప్పుకుంటున్న సర్కులేషన్ లేదు.జబ్బలు చరుచుకునే సంఖ్యలో పాఠకులు,వీక్షకులు లేనే లేరు.పైగా ఓ వైపు ప్రతీ అంశం కాగితపు రహితం అంటూ ఒక్క మీడియా రంగంలో మాత్రమే ముద్రణ కాపీలు అంటూ పాత జీవోలు,నిబంధల మేర జర్నలిస్టులుగా గుర్తింపు ఇస్తామనడం ఏం న్యాయమో? అర్థం కాదు.అన్ని రంగాల్లో మంచీ చెడులు ఉన్నట్లే జర్నలిజంలో కూడా చీడ ఉంది.చొరబడిన చీడకు సరియైన వైద్యం చేయాల్సిందే.అందుకు నిబంధనలు మార్చాల్సిందే.మార్చాల్సిన నిబంధనలు ఏంటి? ఎవరు జర్నలిస్టులు? ఏ విద్యార్హత ఉండాలి? ఏ ప్రాతిపదికన జర్నలిస్టులను గుర్తించాలి? అసలు జర్నలిస్టులకు గుర్తింపు అవసరమా? ప్రభుత్వ రాయితీలు లేనంత మాత్రనా జర్నలిస్టులు జర్నలిస్టులు కాకుండా పోతారా? అక్రిడేషన్లు యాజాన్యాలకు ఉండాలా? లేక జర్నలిస్టులకు యాజమాన్యాలతో సంబంధం లేకుండా ఇవ్వాలా? ఇందుకోసం ఏదైనా అర్హత పరీక్ష ఉండాలా? ఇలా అనేక విషయాలను అధ్యయనం చేయడానికి ఓ మీడియా కమిషన్‌ను వెంటనే దేశ,రాష్ట్రస్థాయిల్లో ఏర్పాటు చేయాలి.పటిష్ఠమైన చట్ట బద్ధత కల ప్రమాణాలను రూపొందించాలి. ఆ దిశగా అడుగులు వేయాల్సిన సమయం ఇదే.

.....

మానసాని కృష్ణా రెడ్డి
9618616110
8074124190

.....

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన
అంతర్గాం తహశీల్దార్ పడాల వరప్రసాద్

వాస్తవం : రామగుండం రూరల్



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ అంతర్గాం రెవెన్యూ అధికారి పడాలవర ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దంపేట్ గ్రామం పంచాయితీలో ప్రారంభించారు.ఈ సందర్భంగా అంతర్గాం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగం కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా కుంగి పోకుండా అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూపాయలు 5 లక్షల వరకు జీవిత బీమా రక్షణ కల్పిస్తుందని ఒక కుటుంబంలో సంపాదించే అర్హత కలిగిన వ్యక్తికి బీమా సదుపాయం వర్తిస్తుందని, బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీ లేదా నామినీలకు బీమా ప్రయోజనం కలుగుతుందని, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించి కష్టకాలంలో అండగా నిలిచే సంక్షేమ పథకమే ఈ ఇందిరమ్మ జీవిత బీమా పథకం అన్నారు.ఇది కేవలం ఒక బీమా పథకం, ఒక కుటుంబ భవిష్యత్తుకు భరోసా, పిల్లల జీవితాలకు రక్షణ, కష్టకాలంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక అండగా ఉంటుందని అన్నారు. అలాగే ప్రజలకు సంక్షేమ పథ కాలు అందిం చడం, ప్రతి కుటుంబానికి వాటిపై అవగా హన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేరే లా కృషి చేయ డమే మా బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగం కిరణ్ కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, గిర్దవార్ గుంట రమేష్, జిపిఓ అంబటి కొండయ్య,వార్డ్ మెంబెర్ ప్రేమవాణి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు కుమార్, రేషన్ షాప్ డీలర్, మండల రేషన్ డీలర్ల అధ్య క్షుడు పైడిపల్లి రమేష్, నాయకులు మెరుగు ప్రసాద్,పల్లె వంశీ,నూనె సౌమిత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉమ్మడి మియాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తాం

తాజా మాజీ కార్పొరేటర్
ఉప్పలపాటి శ్రీకాంత్
ప్రశాంత్ నగర్ న్యూ ప్రశాంత్ నగర్ కాలనీ వరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

వాస్తవం : శేర్లింగంపల్లి



మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ డబుల్ రోడ్డు నుండి న్యూ ప్రశాంత్ నగర్ కాలనీ వరకు నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సిఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగాఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ... రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనుల నాణ్యతా ప్రమాణాలను అధికారులను అడిగి తెలుసున్నామన్నారు. రోడ్డు నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని సిఎంసీ అధికారులకు సూచించారు,మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రశాంత్ నగర్ డబుల్ రోడ్డు నుండి న్యూ ప్రశాంత్ నగర్ కాలనీ వరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల కాలనీ వాసులకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి, కాలనీ వాసుల సూచనలు,సమస్యలను పరిగణనలోకి తీసుకుంటూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించడం జరిగినదని, పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ సహకారంతో.. ఉమ్మడి మియాపూర్ డివిజన్ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం తమ ప్రధాన లక్ష్యమని శ్రీకాంత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంసీ అధికారులు ఏ ఈ నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్, ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రవి, నర్సింలు, రాజు, కాలనీ వాసులు స్థానికులు పాల్గొన్నారు.

ఎల్‌నినోపై పాటల రూపంలో అవగాహన

నీరు, విద్యుత్‌ను
పొదుపుగా వినియోగించుకోవాలి
చెట్లను విరివిగా పెంచాలి

వాస్తవం : భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే నష్టాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి దుప్పటి రవి కళాబృందం సభ్యులు జానపద పాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వర్షాభావ పరిస్థితులు, వాటి ప్రభావాలను ప్రజలకు వివరించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, విద్యుత్‌ను అవసరమైన మేరకే ఉపయోగించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కళాబృందం సభ్యులు పాటల ద్వారా సందేశాన్ని అందించారు. చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని, నీరు, విద్యుత్ వనరులను భవిష్యత్ తరాల కోసం సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, డీపీఆర్ఓ ఆదేశాల మేరకు గ్రామగ్రామాన ఎల్‌నినో ప్రభావంపై ప్రజలను చైతన్యపరిచేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి దుప్పటి రవి, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, గడ్డం రజిత తదితర సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

వాస్తవం : రామగిరి:



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జనరల్ గ్రామ సభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యలు,పారిశుధ్యం, తాగునీటి సరఫరా,వీధి దీపాలు,మౌలిక సదుపాయాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి సభలో ప్రజలకు వివరించారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు కలిగే ప్రయోజనాలు,పథకం అమలు విధానం,అర్హతలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, కోతుల సంచారంతో ప్రజలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.కోతుల ఇళ్లలోకి చొరబడటం, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం,ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.కోతుల బెడద నివారణకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ను కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కోతుల బెడద సమస్యను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.గ్రామ ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పులేటి ప్రదీప్, ఉపసర్పంచ్ కస్పు మహేందర్,వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే

ఆశయ సాధనకు కృషి చేయాలి



వాస్తవం : బెజ్జంకి

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోనగిరి రూపేష్ స్పష్టం చేశారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శనివారం బెజ్జంకి మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రూపేష్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, కుల వివక్ష నిర్మూలన కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాజంలో తరతరాలుగా కొనసాగుతున్న అసమానతలు, అంటరానితనం, మూఢనమ్మకాలపై పోరాడి సమానత్వ సమాజ నిర్మాణానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల అధ్యక్షులు అంతటి రాకేష్, డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు రొడ్డ చరణ్, హరీష్, నరేష్, రాజు,ప్రేమకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని మరోసారి చాటాలి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట:

నవంబర్ 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలపాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో “చలో దీక్షా దివస్” అనే డీపీ , స్టేటస్‌లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ స్ఫూర్తిని, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మరోసారి చాటేలా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా స్పందించి సోషల్ మీడియా ద్వారా దీక్షా దివస్ కార్యక్రమానికి సంఘీభావం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కోపరేట్ బ్యాంక్ చైర్మన్ గుండారం కృష్ణా రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నరసింహులు, పందిర్ల పరుశ రాములు, సర్వే గారి నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ బందార బాల్‌రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్ కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారం చేపడుతున్నారు.

పన్నూర్‌లో నూతన వివో

భవన నిర్మాణానికి భూమిపూజ



వాస్తవం : రామగిరి:

తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించనున్న నూతన గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ చిందం మహేష్ పూజలు చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ,సహకారంతో గ్రామాభి వృద్ధితో పాటు మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు.గ్రామైక్య సంఘం మహిళలకు సొంత భవనం అందుబాటులోకి రావడం వల్ల సమావేశాలు నిర్వ హించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి,వార్డు సభ్యులు చేతి సుధాకర్,సల్పాల సదానందం,తాండ్ర ప్రశాంత్, మున్ని, గౌడ వైష్ణవి, భాస్కరి అరుణ,మోత్కూరి స్వప్న,గ్రామ పెద్దలు,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ధన్వంతరి ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితులపై మాక్ డ్రిల్

వాస్తవం :గోదావరిఖని

ధన్వంతరి ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితులు ముఖ్యం గా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు సహాయక చర్యలపై అవగాహన కల్పించేందుకు సీఐఎస్ఎఫ్ ఫైర్ విభాగం ఆధ్వర్యంలో రెస్క్యూ అండ్ ఎమర్జెన్సీ ఎవాక్యుయేషన్ మాక్ డ్రిల్ నిర్వ హించారు.ఉదయం 11:29 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమం డీసీ/ఫైర్ ఓ వి కె శాస్త్రి పర్యవేక్షణలో జరి గింది. ఈ డ్రిల్‌లో సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బందితో పాటు ధన్వంతరి ఆసుపత్రి సిబ్బంది చురుకుగా పాల్గొ న్నారు.ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి లోని రోగులను వైద్య సిబ్బందిని సురక్షితంగా బయట కు తరలించే విధానాలను ప్రదర్శించారు ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించడం అత్యవసర ద్వారాలను వినియోగించడం అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపు చేసే ప్రాథమిక పద్ధతులను వివరించారు.అనంతరం



పాల్గొన్న వారికి అత్యవసర సమయాల్లో స్పందించాల్సిన విధానం రెస్క్యూ బృందాల మధ్య సమన్వయం రోగులను జాగ్రత్తగా తరలించడం ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా వ్యవహరించడం వంటి అంశాలపై అవగా హన కల్పించారు.ఈ మాక్ డ్రిల్ విజయవంతంగా ముగి సిందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో

పారదర్శకత సత్వర చర్యలు చేపట్టాలి

జీఎం అజయ్ కుమార్

వాస్తవం : గోదావరిఖని

సింగరేణి రామగుండం-1 ఏరియా పర్సనల్ విభాగాన్ని కార్పొరేట్ జీఎం (పర్సనల్), వెల్ఫేర్, సీఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ అజయ్ కుమార్ సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆర్.జి-1 పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరిం చారు.ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి పారిశ్రామిక సంబంధాల మెరు గుదలకు పర్సనల్ విభాగం అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ యాజమాన్యం కార్మి కుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు కృషి చేయా లని పేర్కొన్నారు.ఉద్యోగుల హాజరు మెరుగుదల సెలవు లు ప్రమోషన్లు క్వార్టర్ల కేటాయింపు పదవీ విరమణ ప్రయోజనాలు పీఎఫ్ పెన్షన్ మెడికల్ తదితర అం శాల్లో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులకు అందించాల్సిన సేవలు నిర్దిష్ట సమయంలో



అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పర్సనల్ విభాగంలోని వివిధ సెక్షన్ల పనితీరు ఆయా విభాగాల్లో జరుగుతున్న కార్యకలాపాల గురించి అధికా రులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్ హనుమంతరావు సంక్షేమ అధికారి గణేష్ తదిత రులు పాల్గొని జీఎం అజయ్ కుమార్‌ను శాలువా పుష్ప గుచ్ఛంతో సత్కరించారు.

జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో

ప్రథమ స్థానం సాధించిన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లింగాపూర్ మోడ ల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల గర్రెపల్లి తెలంగాణ మో డల్ స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో లింగాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని గెలుపొందిం చడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆంగోత్ శ్రీనివాస్ తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశా ల నుండి మా విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొ ని ప్రథమ స్థానంలో గెలుపొందడం చాలా గర్వంగా ఉం దని, దీనికిగాను మా పాఠశాలలో మా విద్యార్థులను మా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారిని అభినందించడం జరిగిందని, రాబో యే కాలంలో రాష్ట్రస్థాయి పోటీలో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని కళా



శాల ప్రిన్సిపాల్ ఆంగోత్ శ్రీనివాస్ తెలిపారు. విజయం సాధించిన విద్యార్థుల బృందం బి. అద్వైత్ పదవ తర గతి, జి. రిత్విక్, 9వ తరగతి, డి.సృష్టి ఎనిమిదవ తరగతి విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం జరి గింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆంగోత్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలను

అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

వాస్తవం : బెజ్జంకి

పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం మం డల పరిషత్ కార్యాలయంలో 75 మంది లబ్ధిదారులకు 19, 32,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నదన్నారు. ఇంది రమ్మ ఇళ్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంట్ అందిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు, ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త పెన్షన్ లు, కొత్త రేషన్ కార్డులు, భూమి లేని వారికి కూడా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాలు ఇస్తున్నారని అన్నారు. సీఎం ఆర్ఎఫ్ చెక్కులు కాంగ్రెస్ ప్రభుత్వంలో తొందరగా వస్తు



న్నాయని నేటితో మండలంలో 28 వ సారి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హా యంలో సంవత్సరాలయిన రాలేదని గుర్తుచేశారు. బెజ్జంకి మండల ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. అనంతరం బెజ్జంకి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని బెజ్జంకి మం డల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, ఏ ఎంసి చైర్మన్ మాతంగి శిరీష అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, వైస్ చైర్మన్ పర్ష సంతోష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రముఖ పాత్రికేయుడు

గంగాధర్ కన్నుమూత

వాస్తవం : ముధోల్



మండల కేంద్రమైన ముధోల్‌కు చెందిన ఈనాడు మాజీ సీనియర్ విలేఖరి గంగాధర్ (59) అనారోగ్య కారణాలతో శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. సుదీర్ఘకాలం పాత్రికేయ రంగంలో సేవలందించిన ఆయన మృతి ముధోల్ ప్రాంతంలో విషాదాన్ని నిం పింది. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు పాత్రికేయులు, స్థానిక ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాత్రికేయ రంగానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

అడవి పందుల దాడిలో తీవ్ర గాయాలు

వాస్తవం : కాసిపేట



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కోమటి చేను గ్రామపంచాయతీ పరిధిలోని వరిపేట గ్రామ వాసి అయిన పనస. వెం కటి,తండ్రి రాజం అడవి పందుల దాడిలో తీవ్ర గాయాల పాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత గురువారం రో జున పనస. వెంకటి మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తమ ఆవు దూడలను పెద్దమ్మ,పోచమ్మ గుడి కెనాల్ సమీపం లో మేపుకొని తిరిగి ఇంటికి వస్తున్న సమ యం లో, అడవి పందుల గుంపు ఒక్క సారిగా పనస వెంకటిపై దాడి చేయడంతో వెంకటి తీవ్ర గాయాలపాలయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న తమ కుటుంబ సభ్యులు వెం టనే పనస వెంకటిని చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రిలో చేర్పించినట్లుగా వెంకటి కుటుంబ సభ్యులు తెలియజేశారు. అడవి పందుల దాడిలో తీవ్ర గాయాల పాలై వరం గల్ ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న నిరుపేద వరిపేట వాసి పనస వెంకటి సంఘటనపై అటవీ శాఖ అధికారులు వాస్తవాలు క్షుణ్ణంగా పరిశీలించి మెరుగైన వైద్యం కోసం అటవీ శాఖ ,ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థిక సహాయం చేయాలని వెంకటి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

మృతురాలి కుటుంబాన్ని

పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్



వాస్తవం : చెన్నారావుపేట

మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు..చెన్నారవు పేట మండల కేంద్రానికి చెందిన ఎడ్ల లచ్చమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.విషయాన్ని తెలుసుకున్న కాం గ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ ,జిల్లా కార్యదర్శి క్రిష్ణ చైతన్య రెడ్డితో కలిసి మృతదే హానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మరణించిన లచ్చమ్మ కుమారు లు ఎడ్ల మురళి మల్లయ్య మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోరే కుమార స్వామి కుండే కుమార స్వామి సొసైటీ డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి వార్డు సభ్యులు లక్క రాజు ఉప్పరపెల్లి వార్డు సభ్యులు సమ్మెట బిక్షపతి, డాన్ రాజు రాందన్,కార్యకర్తలు పాల్గొన్నారు.

చామన్‌పెల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ చందా మండలంలోని చమన్ పెల్లి గ్రామంలో శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరై 13 సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రా మాల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగప డతాయని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్ర తా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. చామ నపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని లక్ష్మణ చందా మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా ప్రజలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ట్రైనీ డీఎస్పీలు సంగీత, భవాని, సోన్ సీఐ డి. గోవర్ధన్ రెడ్డి, సర్కిల్ ఎస్సైలు మహేష్, గోపి,శ్రావణి సోన్ సర్కిల్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

వాస్తవం : వలిగొండ :

వలిగొండ పట్టణంలోని గ్రంథాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించా రు.ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో నెలకొన్న కులవివక్ష, అం టరానితనం, మూఢనమ్మకాలు, అసమానతలకు వ్యతిరే కంగా జీవితాం తం పోరాటం చేసిన గొప్ప సంఘ సం స్కర్త అని కొనియాడారు. మహిళలకు విద్య అందిం చాలనే లక్ష్యంతో తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యకు పునాదులు వేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, విద్య, సామా జిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు నేటి సమా జానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహా త్మా జ్యోతిరావు పూలే చూపిన బాటలో నడుస్తూ కుల



మతాలకు అతీతంగా సమానత్వ భావనను పెంపొందిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల యం చైర్మన్ సోమేశ్ బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పల్లెర్ల రామ చందర్, బత్తిని వరుణ్ కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు, రాపోలు పవన్ కుమార్ ప్రజా ఫ్రంట్ మండల అధ్యక్షు డు, పెరుమండ్ల యాదగిరి మాల మహానాడు జిల్లా అధ్య క్షుడు , రాపోలు గోపి దాసిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్, మాద శంకర్ గౌడ్ సీనియర్ నాయకులు, పోలేపాక జానకి రాములు వలిగొండ పట్టణ అధ్యక్షులు, కౌడే కృ ష్ణ, పబ్బు శ్రీకాంత్, ఎమ్మె లింగస్వామి, కాటం గణేష్, పావని రాజు, పిట్టల ఆంజనేయులు, నాయకులు దాసరి శేను,పలువురుప్రజాప్రతినిధులు, సామాజిక కార్య కర్తలు, గ్రంథాలయ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

అక్కల్ చెడలో భూముల రీ సర్వే సదస్సు

డిఐ రాజేష్ , ఏమ్మార్వో అభిద్ అలీ



వాస్తవం : చెన్నారావుపేట :

అక్కల్ చెడ గ్రామంలో భూముల రీసర్వే అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా డిఐ రాజేష్నాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. భూముల రీసర్వేని రైతులందరు సద్వినియోగం చేసుకో వాల ని రైతులందరు అధికారులకు సహకరించాలని రైతుల వద్ద వున్నా ఆధారాలను అధికా రులకు ఇస్తే వారు రైతులకు ఉన్నా దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తారని వచ్చే వారంలో భూముల రీ సర్వే ప్రారంభం అవుతుందని అధికారులు రైతుల వద్దకే వస్తారని ఏవరు ఆందోళనకు గురి కావొద్దని ఎలాంటి సమస్య ఉన్నా సమస్వ యం పాటించి అధికారులకు సహకరించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్ర మం లో డీటి పవన్ కుమార్, మండల సర్వేయర్ దశరత్, ఆర్ఐ రషీద్ ,జీపీవో నర్సింహా స్వామి, పంచాయతీ కార్యదర్శి వీరన్న వార్డు సభ్యులు గ్రామస్థులు రైతులు పాల్గొన్నారు.

మాల సంఘం ఆధ్వర్యంలో పూలే వర్ధంతి

మహిళా విద్యకు బాటలు వేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే : మాలెం మధు

వాస్తవం : గోదావరిఖని

గోదావరిఖనిలో రామగుండం మాల సంఘం ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు మాట్లాడుతూ.. మహిళలు చదువుకోకూడదనే ఆంక్షలు సామాజిక కట్టు బాట్లు కొనసాగుతున్న కాలంలోనే మహాత్మా జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆమెను భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయు రాలిగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం ఆమె ద్వారా బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ మహిళా పాఠ శాలల ఏర్పాటుకు కృషి చేయించిన గొప్ప సంస్కర్త అని పేర్కొన్నారు.సమాజంలో వేళ్లూనుకున్న కులవివక్ష, అంట రానితనం బాల్యవివాహాలు వంటి సామాజిక దురాచారా లకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే తన జీవితాంతం పోరాటం సాగించారని అన్నారు. కులవివక్ష నిర్మూలన సమానత్వ హక్కుల సాధన, మహిళా విద్యాభివృద్ధి అణ గారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. సమాజంలోని ప్రతి



ఒక్కరికీ విద్య అందాలనే ఆశయంతో ఆయన చేపట్టిన ఉద్యమాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు .మహిళలకు విద్య అందించడం ద్వారా సమా జంలో మార్పు తీసుకురావచ్చని నిరూపించిన మహనీ యుడు జ్యోతిరావు పూలే అని అటువంటి గొప్ప సామా జిక సంస్కర్త వర్ధంతిని నిర్వహించుకోవడం మన అదృష్ట మని మాలెం మధు పేర్కొన్నారు. ఆయన ఆశయా లను ముందుకు తీసుకెళ్లడం సమానత్వం విద్య సామా జిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం రామ గుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, పట్టణ అధ్యక్షు లు సోగ్గాల వెంకటి , ఎలకలపల్లి సర్పంచ్ అంజన్న, అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి, కోశాధికారి నూకల మొండి, సమన్వయకర్త నంది నరేష్, కుంభాల రామరా జు,ఎల్కలపల్లి మాజీ ఎంపీటీసీ ఎల్లంకి శ్రీనివాస్, ఎల్కల పల్లి మాజీ ఉప సర్పంచ్ నర్సింగం, దాసరి వెంకట్, కంక శ్రీనివాస్ ,గూటం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ గోశాలలో ఘనంగా నాలుగవ వార్షికోత్సవం



వాస్తవం : అందోల్

జోగిపేట శ్రీ క్రిష్ణ గోశాల నాల్గవ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందు అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ క్రిష్ణ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి నాగభూషణం, మల్లిఖార్జున్ గుప్త, జోగిపేట పట్టణ ప్రముఖులు రంగ సురేష్, చాపల వెంకటేశం, ఎ. రాంబాబు, జగన్ రెడ్డి, పత్తి వీరేశం, దిలీప్ కుమార్ జైన్, బిర్ల శంకర్, మల్లేశం, పల్లె వేంకట రమణ మున్సిపల్ కౌన్సిలర్ పి. శ్రీనివాస్ , భారీ సంఖ్యలో మహిళలు భక్త జనం పాల్గొన్నారు.గోశాల నిర్వహకులు భక్త జనులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

కాలం చెల్లిన యంత్రాలతో కార్మికుల అవస్థలు

స్పేర్ పార్ట్స్ వెంటనే తెప్పించాలి

ఓసీ-2 గనిలో కార్మికులతో మాటామంతి

మేనేజర్ భరత్ కుమార్‌కు వినతి

టీబీజీకేఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య డిమాండ్

వాస్తవం : రామగిరి:

సింగరేణి ఆర్జీ-3 డివిజన్‌లోని ఓసీ-2 గనిలో కాలం చెల్లిన యంత్రాలు,స్పేర్ పార్ట్స్ కొరతతో కార్మికులు ని త్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం ఆయన సెంట్రల్,పిట్ నాయకులతో కలిసి గనిలో పర్య టించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గనిలో ఉన్న 14 డోజర్లలో కేవలం 2-3 మాత్రమే పని చేస్తున్నాయని,4 గ్రేడర్లలో ఒక్కటి మాత్రమే నడుస్తోందని తెలిపారు.గత మూడేళ్లుగా స్పేర్ పార్ట్స్ రాకపోవడంతో డంపర్ల సస్పెన్షన్లు,హీటింగ్ సమస్యలు పరిష్కారం కావ డం లేదన్నారు.గుంతల రోడ్లపై వాహనాలు నడుపుతూ



ఆపరేటర్లు నరకం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. అన ంతరం నాయకులు ఓసీ-2 మేనేజర్ భరత్ కుమార్‌ను కలిసి సమస్యలను వివరించారు.స్పేర్ పార్ట్స్ కోసం కా ర్పొరేట్ స్థాయిలో నివేదించామని,త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని మేనేజర్ హామీ ఇచ్చారు.వారం రోజు ల్లోగా అన్ని విభాగాల సమస్యలపై పూర్తిస్థాయి వినతి పత్రం ఇస్తామని,పరిష్కారంలో జాప్యం జరిగితే ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని నాగెల్లి సాంబయ్య హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జాయింట్ సెక్రెటరీలు దేవ శ్రీనివాస్,పాశం శ్రీనివాస్ రెడ్డి,బ్రాంచ్ సెక్రెటరీ దా సరి మల్లేష్, పిట్ సెక్రెటరీ చిప్ప సురేష్,అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ వీరేగోని సంతోష్ గౌడ్,నాయకులు రవీందర్, వెంకటేశ్వర్లు,బర్ల సుధాకర్,గాండ్ల సతీష్,జగన్నాథం రవి,మోసం రమేష్, వాసాల రామాంజనేయులు,పూజారి కిరణ్, సుదాటి సుగుణాకర్ రావు,సుధాకర్,రమేష్ , కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

లలితా క్లీనిక్ ఆధ్వర్యంలో

సిపిఆర్ పై అవగాహన



వాస్తవం: రాజేంద్రనగర్

లలితా క్లినిక్ కు చెందిన డాక్టర్ రాజేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ది సిటిజెన్స్ కౌన్సిల్ సహకారంతో సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) పై అవగాహన కార్యక్రమం జరి గింది. శనివారం నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీ పార్కులో అవగా హన కార్యక్రమం తో పాటు రక్త పోటు, మధుమేహ పరీక్షలను నిర్వహించారు. సిపి ఆర్ అనేది ఒక అత్యంత ప్రాణ రక్షణ ప్రక్రియ అని వైద్యులు తెలిపారు. వైద్య సహా యం అందేవరకు ముఖ్యమైన అవయవాలకు ఆక్సిజన్, రక్తం అందేలా తీసుకోవాల్సిన ప్రక్రియలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గర్వ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతారాం ధూళిపాళ, ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందె లక్ష్మణరావు, షేక్ ఆరిఫ్, సుమ నలిని, నరేష్, ప్రదీప్, హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సచ్దేవ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నాలెడ్జ్ ఫెయిర్

సృజనాత్మకత నూతన ఆవిష్కరణల ప్రతిభ

వాస్తవం : గోదావరిఖని

ఎన్‌టీపీసీ రామగుండంలోని సచ్దేవ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (హైస్కూల్ అండ్ జూనియర్ కళాశాల) ఆధ్వర్యంలో శని వారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన నాలెడ్జ్ ఫె యిర్ ఎక్స్‌ట్రావగాంజా--2026 ఘనంగా జరిగింది వి ద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత శాస్త్రీయ ఆలోచనా విధానం నూతన ఆవిష్కరణల ప్రతిభను వెలికితీసే ల క్ష్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ నాలెడ్జ్ ఫె యిర్‌లో సుమారు 250 ప్రదర్శనలను విద్యార్థులు ఏర్పా టు చేశారు.సైన్స్, భాషలు కళలు, హస్తకళలు తదితర విభాగాలకు చెందిన ప్రాజెక్టులు నమూనాలు సందర్శకుల ను ఆకట్టుకున్నాయి. పుస్తకాల్లో నేర్చుకున్న విషయాలను ఆచరణాత్మకంగా ఎలా అన్వయించుకోవచ్చో విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమానికి ఎన్‌టీపీసీ రామగుండం జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం) మనీష్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హెచ్ఆర్ విభా గాధిపతి సాగర్ రంజన్ సాహూ అతిథిగా హాజరయ్యా రు. డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రవీణ్ కె చౌదరి, హె చ్ఆర్ డిప్యూటీ మేనేజర్ డాక్టర్ కేవీఎంకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తమ ప్రదర్శనలను అతిథులకు వివరించారు ఆయా





నమూనాల రూపకల్పన పనిచేసే విధానం, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలు నిత్యజీవితంలో వాటి ఉపయో గాలను ఆత్మవిశ్వాసంతో వివరించడం విశేషం విద్యార్థు ల్లోని పరిశోధనాత్మక దృక్పథం, సృజనాత్మకత బృంద స్ఫూర్తి కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఈ ప్రదర్శనల్లో స్పష్టంగా కనిపించాయి.ఈ విజ్ఞాన ప్రదర్శనను పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సందర్శించారు విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి వారితో ముచ్చటిస్తూ ప్రాజెక్టుల వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను వినూత్న ఆలోచనలను అభినందిం చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మనీష్ అగర్వాల్‌తో పాటు ఇతర ప్రముఖులు విద్యార్థుల ప్రతిభను ప్రశం సించారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కొత్త ఆలోచనలకు రూపకల్పన చేయాలని పాఠశాలలో నేర్చుకున్న విజ్ఞానాన్ని వాస్తవ జీవితంలో అన్వయించు కోవాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞాన్ చంద్ మాట్లాడుతూ నాలెడ్జ్ ఫెయిర్ విజయ వం తం కావడానికి కృషి చేసిన విద్యార్థులు ఉపాధ్యాయులు సమన్వయకర్తలను అభినందించారు. ఇలాంటి ప్రదర్శ నలు విద్యార్థుల్లో ఆచరణాత్మక పరిజ్ఞానం ఆత్మవిశ్వాసం సృజనాత్మకతతో పాటు తమ ఆలోచనలను ఇతరులకు వివరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభాపాటవాలు నూతన ఆలోచనలు విజ్ఞాన ప్రదర్శనలతో నాలెడ్జ్ ఫెయిర్ ఎక్స్‌ట్రావగాంజా--2026 విజయవంతంగా ముగిసింది .

అధికారుల తీరుపై

సర్పంచుల అసంతృప్తి

రేషన్ కార్డుల వివరాలేవీ?

సబ్సిడీ విత్తనాల పంపిణీలోనూ సమాచారం కరువు



వాస్తవం : బెజ్జంకి: బెజ్జంకి మండల స్థాయి సమీక్షా సమావేశం అధికారుల పనితీ రుపై సర్పంచుల అసంతృప్తికి వేదికైంది. చీలాపూర్‌పల్లి గ్రామానికి ఎన్ని రేషన్ కార్డులు మంజూరయ్యాయో వెల్లడించాలని సర్పంచ్ నాయబ్ తహసీ ల్దార్‌ను కోరగా, కార్యా లయానికి వస్తేనే సమాచారం ఇస్తామని చెప్పడంపై ఆయ న ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతిని ధులకు గ్రామానికి సంబంధించిన వివరాలు అందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అం దిస్తున్న వేరుశనగ విత్తనాల పంపిణీలో అర్హులైన రైతులకు న్యాయం జరగలేదని పలువురు సర్పంచులు ఆరోపించారు. పంపిణీ వివరాలను ప్రజాప్రతినిధులకు తెలియ జేయకపోవడంపై వ్యవసాయ అధి కారిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.మరోవైపు మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధు లు సమన్వయంతో పనిచేయాలని మానకొం డూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ సూచించారు. సమావేశంలో మం డల ప్రత్యేక అధికారి విజయ్ భార్గవ, ఎంపీడీవో ప్రవీణ్, పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామో దర్, ఏఎంసీ చైర్మన్ మాతంగి శిరీష, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి

వాస్తవం: మోత్కూర్



తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు మోత్కూరు పట్టణ కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోత్కూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ. బాలరాజు గౌడ్ మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే సమాజంలో నెలకొన్న కుల వివక్ష, అసమానతలు, మూఢనమ్మకాల నిర్మూలన కోసం విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా విద్యాభివృద్ధికి, అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా వ్యాప్తి కోసం జ్యోతిబా పూలే చూపిన మార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి. అయజ్, జిల్లా నాయకులు బొడ్డుపల్లి. కళ్యాణ్ చక్రవర్తి,మార్కెట్ డైరెక్టర్ పన్నాల. శ్రీనివాస్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు ముద్దం. జయ శ్రీ,అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బర్రె వెంకన్న,1,10 మరియు 11 వార్డు అధ్యక్షులు కళ్కెం. నర్సయ్య,వర్రె. మహేందర్,అన్నేపు మల్లేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు సుంకిశాల. అనిల్, యూత్ పట్టణ అధ్యక్షులు ఆలకుంట్ల రాజు,మండల నాయకులు ఎడ్ల. శ్రీను,రంగా రెడ్డి,గడ్డం. లక్ష్మయ్య, పసునూరి సత్తిరెడ్డి,కందుకూరి మురళి,అన్నేపునర్సింహ, పల్లపు సమ్మయ్య, వసం స్వామి,ఎండి బాబర్, ఎండి. చాంద్,తొంట యాదగిరి,కోమటి జనార్ధన్, డెంకల. నరేష్,బత్తిని శేఖర్, చుక్క వెంకన్న,కురిమేటి సైదులు, కన్నెబోయిన వెంకన్న,రాంపాక రాము, శ్రీశైలం,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై

పోలీసుల మెరుపు దాడి

11 మంది పట్టివేత, రూ. 24,200 నగదు స్వాధీనం



వాస్తవం : హుస్నాబాద్ :

హుస్నాబాద్ పట్టణ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించి 11 మందిని అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు శనివారం ఎస్సై లక్ష్మారెడ్డి మరియు సిబ్బంది జూదరులను పట్టుకోవడం గమనార్హం. వీరి వద్ద నుండి నగదు రూ. 24,200, 5 మోటార్ సైకిల్లు,6 సెల్ ఫోన్లు,104 పేక ముక్క లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. పేకాట జూదం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

బెంబెరలో గంజాయి పట్టివేత

మూడు వ్యవసాయ పొలాల్లో
250 నుంచి 300 మొక్కలు స్వాధీనం
డాగ్స్ స్క్వాడ్‌తో గంజాయి నిల్వల గుర్తింపు
వారంలోనే రెండోసారి భారీ ఆపరేషన్..
ఎస్పీ డా. జి. జానకి షర్మిల పర్యవేక్షణలో తనిఖీలు

వాస్తవం : ముధోల్



గంజాయి అక్రమ సాగు, విక్రయాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు చేపడుతున్న ప్రత్యేక ఆపరేషన్లలో మరో భారీ సాగు వెలుగులోకి వచ్చింది. ముధోల్ నియోజకవర్గం లోని బెంబెర గ్రామ పరిధిలోని మూడు వ్యవసాయ పొలాల్లో పత్తి పంట మధ్య సాగు చేస్తున్న సుమారు 250 నుంచి 300 గంజాయి మొక్కలను పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పర్యవేక్షణలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం శనివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి గంజాయి సాగును వెలుగులోకి తీసుకొచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు బెంబెర గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మూడు పొలాల్లో పత్తి పంట మధ్య గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు గుర్తించారు. ఒక పొలంలో గంజాయి మొక్కలను ఇప్పటికే కోసి విక్రయానికి సిద్ధంగా ఉంచినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా సంబంధిత వ్యక్తుల ఇంటి వెనుక ఉన్న పొలంలో కోసిన గంజాయిని దాచిపెట్టినట్లు గుర్తించారు. డాగ్స్ స్క్వాడ్ శునకాల సహాయంతో గంజాయి వాసనను పసిగట్టి దాచిన ప్రదేశాన్ని గుర్తించి అక్కడ నిల్వ ఉంచిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు, నిల్వలకు సంబంధించి పోలీసులు ప్రత్యేక బృందాలతో తనిఖీలు, గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు. మరిన్ని అక్రమ సాగు, నిల్వలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల పరిశీలన అనంతరం గంజాయి పంట విలువను వెల్లడించనున్నారు. పంచనామా ప్రక్రియ పూర్తిచేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు.

రెండు రోజుల వ్యవధిలో రెండో భారీ ఆపరేషన్...

జిల్లాలో గంజాయి అక్రమ సాగును అరికట్టేందుకు చేపట్టిన 'గంజాయి గస్తీ' కార్యక్రమం ద్వారా ప్రజల్లో మాదకద్రవ్యాలపై అవగాహన పెరుగుతోందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రజల నుంచి అందుతున్న విశ్వసనీయ సమాచారంతో అక్రమ గంజాయి సాగును గుర్తించి అడ్డుకోగలుగుతున్నామని పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం మామడ మండలంలో రెండున్నర ఎకరాల్లో గంజాయి సాగును గుర్తించగా తాజాగా బెంబెర గ్రామంలో మూడు వ్యవసాయ పొలాల్లో సాగును గుర్తించడం జరిగిందన్నారు.అధిక ఆదాయం వస్తుందనే ఆశతో గంజాయి సాగుకు పాల్పడితే రైతులు తమ కుటుంబాన్ని, పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకున్నట్లేనని ఎస్పీ హెచ్చరించారు. గంజాయి సాగు, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి సాగు లేదా మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు...

తానూరు మండలంలోని బెంబెరలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆపరేషన్‌లో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ప్రొబేషనరీ డీఎస్పీలు గజారే సంగీత, చట్టు భవాని, ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఆర్ఎస్ఐలు రాకేష్, విజయ్, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది, పాల్గొన్నారు.

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ శ్రేణులకు కోరుకంటి చందర్ పిలుపు



వాస్తవం : గోదావరిఖని ఆర్సీ

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టమైన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకుంటూ నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.శనివారం శ్రీమయి లగ్జరీ హోల్లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని సభ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమని పేర్కొన్నారు.నవంబర్ 29న జరిగే దీక్షా దివస్ సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రామగుండం కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

త్యాగాల చరిత్రను రేపటి తరాలకు అందించేందుకే దీక్ష దివస్

వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలి
మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

వాస్తవం : హుస్నాబాద్ :



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే అత్యంత కీలకమైన ఘట్టమని, ఇది నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, రేపటి తరాలకు అందించేందుకే దీక్ష దివస్ వేదిక కానుందని, 2009 నవంబర్ 29న కేసీఆర్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు నాంది పడిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలను నేటి యువతకు, భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. శనివారం హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్, మంథని మాజీ శాసనసభ్యుడు పుట్ట మధు హాజరయ్యారు. అనంతరం మాజీ ఎంపీ వినోద్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లు, జనసమీకరణ, రవాణా, పార్కింగ్ తదితర అంశాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలుమార్లు నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అన్నారు.2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారని వినోద్ కుమార్ గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, భవిష్యత్తు కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.హైదరాబాద్‌లో ఉద్యోగాల విషయంలో ఫ్రీజోన్ వివాదం తెలంగాణ యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే స్థానికుల హక్కులకు రక్షణ ఉంటుందని కేసీఆర్ భావించి ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమయ్యారని వివరించారు.కేసీఆర్ దీక్ష ప్రారంభమైన రోజే తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి ఆత్మాహుతి ఘటన చోటుచేసుకోవడం ఉద్యమ చరిత్రలో విషాదకరమైన సంఘటనగా నిలిచిపోయిందన్నారు. డిసెంబర్ 3న శ్రీకాంతాచారి మరణం తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. తెలంగాణ అంతటా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 2009 డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటన చేసిందని గుర్తుచేశారు.అనంతరం కేసీఆర్ తన ఆమరణ నిరాహార దీక్షను విరమించారని తెలిపారు. అయితే, డిసెంబర్ 23న కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినప్పటికీ తెలంగాణ ప్రజలు వెనుకడుగు వేయలేదని, రాజకీయ జేఏసీ ఏర్పాటు, వంటావార్పు, రైల్ రోకో, మిలియన్ మార్చ్ వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల ద్వారా పోరాటాన్ని మరింత ఉధృతం చేశారని వివరించారు.చివరకు తెలంగాణ ప్రజల ఐక్య పోరాట ఫలితంగా 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన దీక్షే డిసెంబర్ 9 ప్రకటనకు, తద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలకమైన మలుపుగా నిలిచిందని పేర్కొన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో అనేకమంది నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు త్యాగాలు చేశారని వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమం గురించి నేటి యువతకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి రాష్ట్ర సాధన వరకు సాగిన పోరాట చరిత్రను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. రాజకీయాల్లో ప్రభుత్వాలు మారడం సహజమని, అయితే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, హక్కులు, అభివృద్ధి విషయంలో రాజీ పడకూడదని అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొంది, ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 29న కరీంనగర్ సమీపంలోని అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ బహిరంగ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.సభకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉన్నందున రవాణా, పార్కింగ్, సభా ప్రాంగణ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఇటీవల సభా ప్రాంగణాన్ని సందర్శించి పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు.రాష్ట్ర పార్టీ నియమించిన నాయకత్వం ఆధ్వర్యంలో నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని, వివిధ ప్రాంతాల నుంచి ప్రజలను సమీకరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు.సభ మధ్యాహ్నం గం.4 లకు ప్రారంభమై సాయంత్రం గం.5 నుంచి గం.5.30 మధ్య ముగిసేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రజలు మధ్యాహ్నం భోజనం అనంతరం ముందుగానే బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకోవాలని, ఆలస్యంగా వస్తే ట్రాఫిక్, జనసం దోహం కారణంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని సూచించారు.సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చేందుకు కృషి చేస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలకు వినోద్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పునర్విభజన ఖాయమే

- లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా బిల్లు ఆమోదానికి రంగం సిద్ధం
- మద్దతు ప్రకటించిన డీఎంకే, ఎన్‌సీపీ(ఎస్పీ)..
- అనుకూలంగా 355 మంది సభ్యులు!
- 358 మంది ఓటు వేస్తే నెగ్గనున్న బిల్లు
- డిసెంబరు 2న లోక్‌సభలో..
- 3న రాజ్యసభలో బిల్లుకు ఓటింగ్



న్యూఢిల్లీ, నవంబరు 28 : నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ అమలు బిల్లు ఈసారి ఆమోదం పొందడం ఖాయంగా కనిపిస్తోంది. ఇందుకోసం లోక్‌సభలో అవసరమైన మూడింట రెండో వంతు సభ్యుల మద్దతును అధికార పక్షం దాదాపుగా కూడగట్టింది. ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీలకు తోడు డీఎంకే, ఎన్‌సీపీ (శరద్‌పవార్) కూడా డీలిమిటేషన్ బిల్లుకు తాము మద్దతిస్తామని ప్రకటించాయి. ఒకరిద్దరు సభ్యులు తక్కువ అయినా ఇబ్బంది కాకుండా.. ప్రతిపక్ష ఇండి కూటమిలోని పార్టీల నుంచి కొందరు సభ్యులు గైర్హాజరయ్యేలా, మరికొందరు క్రాస్ ఓటింగ్ చేసేలా అధికార పక్షం వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. దీంతో డీలిమిటేషన్ బిల్లు ఆమోదం ఇక లాంఛనమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డిసెంబరు 2న లోక్‌సభలో, 3న రాజ్య సభలో ఆమోదం పొందుతుందని బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నెల 30న (సోమవారం) ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే.. ఇటీవల మరణించిన ఎంపీలకు సంతాప తీర్మానాలు, మంత్రుల పత్రాలు, జలవనరుల మంత్రిత్వ శాఖ స్థాయీ సంఘం నివేదికలను ప్రవేశపెడతారు. ఆ వెంటనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా గతంలో వీగిపోయిన డీలిమిటేషన్ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు (131వ రాజ్యాంగ సవరణ బిల్లు) లను ఉపసంహరించుకుంటారు. అనంతరం న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ 132వ రాజ్యాంగ సవరణ బిల్లు, అందుకు సంబంధించిన కేంద్ర పాలిత ప్రాంతాల సవరణ బిల్లును ప్రవేశపెడతారు. ఆ వెంటనే వాటిపై చర్చ ప్రారంభమవుతుంది. ఈ మేరకు లోక్‌సభ శనివారం రాత్రి సభాకార్యకలాపాల జాబితాను విడుదల చేసింది.ప్రస్తుతం లోక్‌సభలోని 542 మంది సభ్యుల్లో ఇద్దరు మరణించడం, ఒకరు రాజీనామా చేయడంతోపాటు మరో ఇద్దరు జైల్లో ఉన్నారు. దీంతో మిగిలిన 537 ఎంపీల్లో 358 మంది ఓటు వేస్తే బిల్లులు నెగ్గనున్నాయి. కాగా, అధికార ఎన్డీఏ కూటమికి ఇప్పటికే 321 మంది సభ్యులున్నారు. వీరికితోడు 22 మంది సభ్యులున్న డీఎంకే, 8 మంది సభ్యులున్న ఎన్‌సీపీ (శరద్‌పవార్) కూడా మద్దతు ప్రకటించాయి. లోక్‌సభలో తమిళనాడు వాటా తగ్గకుండా చూడాలన్న తమ డిమాండ్ నెరవేరుతుండడంతో బిల్లుకు మద్దతివ్వాలని నిర్ణయించినట్లు డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ప్రకటించారు. శనివారం ఆ పార్టీ ఎంపీలతో సమావేశం అనంతరం ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. అంతేకాకుండా.. ఇండి కూటమికి గుడ్‌బై చెబుతున్నట్లు కూడా పరోక్షంగా పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభలో తమ సభ్యులకు స్థానాలను కాంగ్రెస్ సభ్యులకు దూరంగా కేటాయించాలంటూ స్పీకర్ ఓం బిర్లాను కోరారు. దీంతో సోమవారమే వారి సీట్లను మారుస్తారని బీజేపీ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఎన్‌సీపీ (శరద్‌పవార్) మద్దతును ఆ పార్టీ సీనియర్ నేత ప్రఫుల్ పటేల్ ప్రకటించారు. వీరికి తోడు వైసీపీకి చెందిన నలుగురు సభ్యులు కూడా మద్దతివ్వను న్నారు. దీంతో ఎన్‌డీఏ బలం 355కు చేరిన ట్లయింది. వీరు కాకుండా.. సమాజ్‌వాది పార్టీ, ఆర్జేడీ, జేఎంఎం, కాంగట?స్రకు చెందిన పలువురు సభ్యులు గైర్హాజరు కావడమో, క్రాస్ ఓటింగ్ చేయడమో జరుగుతుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. కర్ణాటకలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని భావిస్తున్న ఆ రాష్ట్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ ఎంపీలు ఇప్పటికే బీజేపీ అగ్రనేతలతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ రీత్యా నియోజకవర్గాల పునర్వి భజన, మహిళా రిజర్వేషన్‌కు వీలు కల్పించే బిల్లుల ఆమోదానికి ఎటువంటి అడ్డంకులు లేవని తెలుస్తోంది.

30 అర్ధరాత్రి వరకు చర్చ..

డీలిమిటేషన్ బిల్లుపై లోక్‌సభలో సోమవారం అర్ధరాత్రి వరకు చర్చ జరుగుతుందని, మంగళవారం సాయంత్రం బిల్లు ఆమోదం పొందుతుందని బీజేపీ పార్లమెంటరీ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక రాజ్యసభలో మంగళ, బుధ వారాల్లో బిల్లుపై చర్చ, ఆమోదం జరుగుతాయని అంటున్నాయి. అనంతరం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు బుధవారం వాయిదా పడి వర్షాకాల సమావేశాల ప్రొరోగ్ జరుగుతుందని, ఆ తర్వాత శీతాకాల సమావేశాలపై ప్రకటన వస్తుందని సమాచారం. సాధారణంగా ఒక సెషన్‌కు, మరో సెషన్‌కు మధ్య 15 రోజుల వ్యత్యాసం ఉంటుందని, అయితే స్పీకర్ ఆ వ్యత్యాసాన్ని ఒకటి రెండు రోజులు తగ్గించవచ్చునని అధికార వర్గాలు తెలిపాయి. ఈ రీత్యా డిసెంబరు 14 నుంచి నెలాఖరు వరకు శీతాకాల సమావేశాలు జరిగే అవకాశాలున్నాయి.

మోరీ స్లాబ్‌పై ఆక్రమణలు,నిర్మాణాలు వద్దు

వాస్తవం : మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా నిర్మాణం చేసిన మోరీ స్లాబ్ పై ఎలాంటి ఆక్రమణలు మరియు నిర్మాణాలు జరగకూడదని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ. నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు వెంట ఉన్నటువంటి దుకాణ యాజమనుదారులు తమ వ్యాపారాలకు సంబందించి వస్తువులు మోరీ స్లాబ్ పై ఉంచడం మరియు తాత్కాలిక నిర్మాణాలు వలన పాదాచారులకు, వాహణదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధముగా హోటల్ యజమానులు, కిరాణా షాప్ యజమానులు, బట్టల షాప్ యజమానులు మరియు ఇతరులు వారి యొక్క దుకాణంలకు సంబందించి వస్తువులు మరియు వారి దుకాణము కి సంబందించిన నేమ్ బోర్డు లు మోరీ స్లాబ్ పైన ఉంచడం జరుగుతుంది. కావున మోత్కూరు పట్టణ దూకన యాజమనుదారులకు తెలియజేయునది ఏమనగా! మీకు సంబందించిన వస్తువులు మరియు నిర్మాణాలు ఏమైనా మోరీ స్లాబ్



మీద ఉండకూడదు, కావున మీకు సంబందించిన వస్తువులు మెయిన్ రోడ్డు వెంట ఉన్నటువంటి మోరీ స్లాబ్ పై ఉన్నట్లయితే తేదీ. 30.11.2026 వరకు తొలగించుకోగలరు. లేనియెడల తేది. 01.12.2026 నుండి మెయిన్ రోడ్డు వెంట ఉన్నటువంటి మోరీ పై దుకాణ ములకు సంబందించి ఏవైనా వస్తువులు మరియు నిర్మాణాలు ఉన్నట్లయితే ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మున్సిపల్ సిబ్బందిచే తొలగించి, భారీ జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు తీసుకొనవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు

మహాత్మా జ్యోతి రావు పూలే



వాస్తవం : మేడిపల్లి : శనివారం నాడు మహాత్మా జ్యోతి రావ్ ఫూలే 136వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జ్యోతి రావ్ ఫూలే చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శి హరీష్, ఎండీ.అన్వర్ మాట్లాడుతూ..జ్యోతిరావ్ గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోటమాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. కుల విధానంలో పూలే బ్రాహ్మణుల ఆధి పత్యాన్ని వ్యతిరే కించాడు. జ్ఞాన సంపదకు అందరికి అవకాశం ఇవ్వాలని భావించాడు. సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెం దదని పూలె గట్టిగ నమ్మేవారు.1848 ఆగష్టు లో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సాహించాడు.ఈ యొక్క పాఠశాలలో అన్ని కులాలతో పాటు అంటరాని వారికి కూడా బోధించేవారు.స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను విమర్శించేవాడు. వితం తు పునర్వివాహాలకు పూలె మద్దతు పలికేవాడు.స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు.1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజాన్ని పూలె స్థాపించాడు. పూలె ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్ ,మహేష్, ఆకాష్, విక్రమ్,శ్రీకాంత్ ప్రవీణ్,సంతోష్,రాజు, శివ, పాల్గొన్నారు.

ఓటు దొంగలించే కుట్రను తిప్పి కొడతాం

వరంగల్‌లో కాంగ్రెస్ యుద్ధభేరి

వాస్తవం : వరంగల్ జిల్లా ప్రతినిధి

హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 'ఓట్ బచావో – దేశ్ బచావో' (ఫేజ్ – 3) వరంగల్ క్లస్టర్ సమావేశం ఘనంగా జరిగింది. హనుమకొండ, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎండి అయ్యూబ్ గార్ల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, 'ఐ యామ్ ఓట్ రక్షక్' యాప్ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్లు అరికెల నర్సారెడ్డి, దుద్దిళ్ల శ్రీనుబాబు, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు మరియు ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టీఎస్ మేర కాపరేటివ్ చైర్మన్ సంగ వెంకటరాజం, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇవి శ్రీనివాస్ రావు, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, వరంగల్ గ్రైన్ మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ కూచన రవళి మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఏఎస్డీడీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్) జాబితాను నాయకులు, కార్యకర్తలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగానో లేదా పొరపాటుననో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తొలగించబడకుండా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తలకు 'ఐ యామ్ ఓట్ రక్షక్' యాప్ వినియోగంపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో తమ పేరు తొలగించబడిందో లేదో తనిఖీ చేసుకోవడానికి మరియు తొలగించబడిన పేర్లను తిరిగి చేర్చుకోవడానికి దరఖాస్తు చేసేందుకు ఐయామ్‌ఓట్రక్షక్ డాట్ ఇన్ వెబ్ సైట్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, బూత్ స్థాయిలో ప్రతి ఓటరుకు ఈ వెబ్ సైట్ ద్వారా సహాయం అందించాలని సూచించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుండి మండల, నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు రూపొందించిన నిర్దిష్ట షెడ్యూల్ మరియు యాక్షన్ ప్లాన్ ను క్రమశిక్షణతో అమలు చేయాలని ఆదేశించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడానికి నాయకులు, కార్యకర్త లు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసే కుట్రలను తిప్పికొట్టేందుకే ఏఐసీసీ 'ఓట్ బచావో – దేశ్



బచావో' కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి కార్యకర్త ఒక ఓటు రక్షకుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ కోఆర్డినేటర్లు అరికెల నర్సారెడ్డి, దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీలు మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తూ యాక్షన్ ప్లాన్ ప్రకారం ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని దిశానిర్దేశం చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఈ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూనే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కోరారు.

మహాత్మా జ్యోతిరావు ఫూలేకు ఘన నివాళులు

వాస్తవం : రాజేంద్రనగర్



మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా శనివారం రాజేంద్రనగర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీ యుల జయం తుల ఉత్సవ కమిటీ రాజేం ద్రనగర్ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోయిల జీవన్‌దాస్ మాట్లాడుతూ... సామాజిక సమాన త్వం, విద్య, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు ఫూలే సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, కుల వివక్ష నిర్మూలన ఎనలేని కృషి చేశారన్నారు. మహిళలకు విద్య అందించడం కోసం ఆయన చేసిన కృషి భారత సామాజిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని కొనియాడారు. సమాజంలో కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలన్న మహనీయుడి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మాజీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, చంద్రశేఖర్, కవ్వగూడెం జనార్దన్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.